క్లుప్తంగా

వాట్సాప్‌లోనూ అర్జీలు పంపొచ్చు

–ఆర్డీఓ కిరణ్‌కుమార్


మాట్లాడుతున్న ఆర్డీఓ కిరణ్‌కుమార్

గూడూరు: రెవెన్యూ సమస్యలకు సంబంధించిన అర్జీలను వాట్సాప్ ద్వారా పంపి, వాటిని పరిష్కరించుకోవచ్చని ఆర్డీఓ కిరణ్‌కుమార్ పేర్కొన్నారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడారు. రెవెన్యూ సమస్యలపై అర్జీలను అందజేయాలనుకునే వారు 9490947555 అనే నంబర్‌కు వాట్సాప్ ద్వారా పంపవచ్చన్నారు. త్వరితగతిన తీసుకునే పరిష్కార చర్యలను కూడా అర్జీదారులకు తెలియజేస్తామని ఆయన తెలిపారు. అవకాశాన్ని డివిజన్ పరిధిలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

మహిళలకే అత్యంత ప్రాధాన్యం


వాటర్ డిస్పెన్సరీని ప్రారంభిస్తున్న ఎల్లసిరి

గూడూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మహిళలకు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీఈసీ సభ్యుడు ఎల్లసిరి గోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని మెప్మా కార్యాలయంలో తాళ్లూరు శ్రీనివాసులు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా వాటర్ డిస్పెన్సరీని ఆయన మంగళవారం ప్రారంభించారు. ట్రస్ట్ సభ్యులు శివకుమార్‌రెడ్డి, సురేంద్రబాబు, బత్తిన వంశీ, పెంచలగౌడ్, కృష్ణ, అనిల్ పాల్గొన్నారు.

జన సురక్షపై అవగాహన సదస్సు


పొదుపు మహిళలతో మాట్లాడుతున్న బ్యాంకర్లు

వాకాడు: నిడిగుర్తి గ్రామంలో మంగళవారం చిట్టమూరు మండలం మల్లాం ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జన సురక్ష పథకాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకర్లు, వైఎస్సార్ క్రాంతి పథం, సచివాలయ సిబ్బంది పాల్గొని ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. అలాగే ప్రధాన మంత్రి జీవనజ్యోతి, సురక్ష పథకాలపై అవగాహన కల్పించారు. బ్యాంక్ మేనేజర్ శ్రీకాంత్, పొదుపు మహిళలు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన


ర్యాలీలో మాట్లాడుతున్న అజిత్‌కుమార్‌రెడ్డి

వాకాడు: రావిగుంటపాళెంలో మంగళవారం ఆంధ్రప్రదేశ్ సంఘ నిర్వాహక ప్రకృతి వ్యవసాయ కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు దువ్వూరు అజిత్‌కుమార్‌రెడ్డి ప్రకృతి వ్యవసాయ అవగాహన ర్యాలీలో పాల్గొన్నారు. అజిత్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంతో రైతుకు అధిక దిగుబడులతోపాటు మంచి లాభాలు ఉంటాయన్నారు. యూనిట్ ఇన్‌చార్జ్ రాంబాబు, సామిరా, శరత్‌బాబు, నాగలక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

సామాజిక తనిఖీపై శిక్షణ

దక్కిలి: మండలంలోని అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులకు పాఠశాలల సామాజిక తనిఖీపై మంగళవారం దక్కిలి జెడ్పీ హైస్కూల్‌లో శిక్షణ కార్యక్రమం జరిగింది. ఎంఈఓ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆయా పాఠశాలలో ఉన్నటువంటి మౌలిక వసతులు, అకడమిక్ విషయాలైన విద్యార్థుల ప్రగతి, ఉపాధ్యాయుల పనితీరును ఆన్‌లైన్‌లో పొందుపరచాలని సూచించారు. రిసోర్సుపర్సన్ రవికుమార్, హెచ్ఎంలు ఎస్‌సుబ్రమణ్యం, భాస్కర్‌రావు, శ్రీనివాసులు, బాబయ్య, విజయలక్ష్మి జగదీష్‌బాబు పాల్గొన్నారు.

విద్యాసామగ్రి అందజేత


విద్యా సామగ్రి అందజేస్తున్న సీడీపీఓ

గూడూరు: పట్టణంలోని అంగన్‌వాడీ పిల్లలకు విద్యా సామగ్రిని ఐసీడీఎస్ సీడీపీఓ మెహబూబి ఎంఎఫ్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మంగళవారం అందజేశారు. ట్రస్ట్ అధ్యక్షుడు మగ్దూం మొహిద్దీన్, ఎండీ అన్వర్, యస్దాని, కరీముల్లా, జ్యోతికిరణ్, ఆశా బేగం, మోతీజాన్, గయాస్ పాల్గొన్నారు.

పెంచలకోనలో రామానుజ జయంతి



రాపూరు: పెంచలకోన క్షేత్రంలో మంగళవారం రామానుజ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాత్రి కోన మాడవీధుల్లో క్షేత్రోత్సవం నిర్వహించారు.

జగనన్న పాలనపై ఎనలేని నమ్మకం

● ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య


ప్ల కార్డులను ప్రదర్శిస్తున్న ఎమ్మెల్యే కిలివేటి, నేతలు

నాయుడుపేటటౌన్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పాలనపై ప్రజల్లో గట్టి నమ్మకం కలిగిందని ప్రతి పక్ష పార్టీలు చేస్తున్న కుట్రలు, కుతంత్రాలను వారు నమ్మే పరిస్థితిని లేరని సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పేర్కొన్నారు. నాయుడుపేటలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహం వద్ద మంగళవారం సూళ్లూరుపేట నియోజవర్గ పరిధిలోని పార్టీ శ్రేణులతో కలిసి జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం కోటి గడపలకు చేరువైన సందర్భంగా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఏ పార్టీ చేయని విధంగా అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు చేపట్టిన ఘనత జగనన్న సారథ్యంలో వైఎస్సార్‌సీపీకే దక్కుతుందన్నారు. జగనన్నే మా భవిష్యత్తు పేరుతో నాయకులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రజల మనోభావాలను తెలుసుకునే విధంగా పీపుల్ మెగా సర్వేను ప్రారంభించి నేటికి రాష్ట్రం మొత్తంమీద కోటి గడపలకు వెళ్లి పూర్తి చేశారన్నారు. మీకు దమ్ముంటే 2019 నుంచి జరిగిన తమ పార్టీలో అభివృద్ధి, 2014–19 వరకు జరిగిన టీడీపీ అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమా అంటూ ఎమ్మెల్యే సంజీవయ్య టీడీపీకి సవాల్ విసిరారు. అనంతరం కోటి కుటుంబాల సర్వే పూర్తిచేసినట్లు ఎమ్మెల్యేతోపాటు నాయకులందరూ కలిసి ప్ల కార్డులను ప్రదర్శించారు. కిషోర్ యాదవ్, కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి, దువ్వూరు బాలచంద్రారెడ్డి, వెంకట రమణారెడ్డి, సుబ్రహ్మణ్యంరెడ్డి, అనిల్‌రెడ్డి, సుధాకర్, రఘు, దీపిక, వెంకటకృష్ణారెడ్డి, రాజారెడ్డి, భవానిరెడ్డి, మాధవరెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, వేణు యాదవ్, జయరామయ్య, సిద్ధయ్య, చెంచయ్య, మల్లికార్జున రెడ్డి, ధనలక్ష్మి, అరుణారెడ్డి, శేఖర్‌రెడ్డి, రత్నశ్రీ, రవి, చంద్రారెడ్డి పాల్గొన్నారు.

సంక్షేమ సారథికి ఆదరణ అమోఘం

తడ: సంక్షేమ సారథి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి ప్రజల నుంచి లభిస్తున్న ఆదరణ అమోఘమని సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మంగళవారం కాదలూరు పంచాయతీ కట్టవ గ్రామంలో జరిగింది. స్థానికుల నుంచి ఎమ్మెల్యేకు ఘన స్వాగతం లభించింది. ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి సంక్షేమ లబ్ధిని వివరించి బుక్‌లెట్‌ను అందజేశారు.. కిలివేటి మాట్లాడుతూ జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమానికి అపూర్వస్వాగతం లభించడం జగనన్న సంక్షేమ పాలనకు ప్రతిరూపం అని అన్నారు. అనంతరం కట్టవ గ్రామంలో ఏర్పాటు చేసిన జగనన్న లేఔట్‌లో ఎమ్మెల్యే మొక్కలు నాటారు. లేఔట్‌లో ఇళ్ల నిర్మాణం పూర్తయిన ఇళ్లల్లో నివశిస్తున్న గిరిజనులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట ఎంపీపీ రఘురెడ్డి, జిల్లా ఏఏబీ సభ్యులు మారంరెడ్డి మునీష్‌రెడ్డి, తడ సర్పంచ్ ఆర్ముగం, నేతలు వేణుగోపాల్‌రెడ్డి, రవిరెడ్డి, గోపాల్‌రెడ్డి, విజయ్‌కుమార్, రమేష్, శివకుమార్ ఉన్నారు.


కట్టవ గ్రామంలో లబ్ధిదారులకు బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే కిలివేటి

శ్రీవారి సేవలో నెల్లూరు ఎస్పీ


పెంచలకోనలో ఆలయ ప్రదక్షిణ చేస్తున్న ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి


ప్రదక్షిణ చేస్తున్న ఆర్డీఓ మాలోల దంపతులు

రాపూరు: పెంచలకోనలో వెలసియున్న పెనుశిల లక్ష్మీ నరసింహస్వామి, ఆదిలక్ష్మీదేవి, ఆంజనేయస్వామిని మంగళవారం నెల్లూరు జిల్లా ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు దేవస్థాన అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి మూడు ఆలయాల్లో ప్రత్యేక పూజలు, వేదపండితుల ఆశీర్వచనాలు, ప్రసాదాలు అందజేశారు. అనంతరం మే 1నుంచి జరగనున్న బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రాపూరు పోలీస్‌స్టేషన్‌ను పరిశీలించారు. ఆయన వెంట ఆత్మకూరు డీఎస్పీ కోటారెడ్డి, రాపూరు సీఐ కోటేశ్వరావు, ఎస్ఐ క్రాంతికుమార్ ఉన్నారు.

శ్రీవారిని దర్శించుకున్న ఆర్డీఓ

పెనుశిల లక్ష్మీనరసింహస్వామిని నెల్లూరు ఆర్డీఓ మాలోల మంగళవారం కుటుంబసభ్యులతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నెల్లూరు అటవీశాఖ జిల్లా అధికారి చంద్రశేఖర్‌తో కలిసి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పరిశీలించారు.

కల్యాణం..కమనీయం


కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

దక్కిలి: వెంబులూరు పంచాయతీలోని (పెదకోన) వెలుగొండలు కింద వెలసియున్న యోగ లక్ష్మీనరసింహస్వామి ఆలయం గోవింద నామస్మరణతో మార్మోగింది. బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం పది గంటలకు స్వామి, అమ్మవార్ల కల్యాణం, రాత్రి 7గంటలకు తెప్పోత్సవం వైభవంగా నిర్వహించారు. కల్యాణం తిలకించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.

భోజనం అందజేత అభినందనీయం

చిట్టమూరు: మండలంలోని ఆరూరు, అరవపాళెం, కోగిలి, కొత్తగుంట గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మంగళవారం మధ్యాహ్నం చిట్టమూరు ఎస్ఐ లక్ష్మీభవాని భోజన ప్యాకెట్‌లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ వివేకానంద చారిటబుల్ ట్రస్టు సహకారంతో చెన్నైకు చెందిన బాలు భాస్కర్ ఆర్థిక సాయంతో విద్యార్థులకు పౌష్టికాహారం అందజేయడం అభినందనీయమన్నారు. టీఎమ్మార్ విద్యా సంస్థల డైరెక్టర్ విజయలక్ష్మి, ట్రస్టు చైర్మన్ రహంతుల్లా, ఆశ శ్రీనివాసులు, హెచ్ఎం జ్యోతి పాల్గొన్నారు.

నేడు గడప గడపకు మన ప్రభుత్వం

దొరవారిసత్రం: మండల పరిధిలోని మీజూరు, కారికాడు, వేలికాడు, తొగరాముడి గ్రామాల్లో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు తప్పక హాజరుకావాలన్నారు.

సైదాపురం: గులించెర్ల గ్రామ సచివాలయ పరిధిలో రేపు గురువారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మాజీ సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు రాంగోపాల్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి పాల్గొంటారన్నారు.

గడ్డివామి దగ్ధం

వెంకటగిరి: పశువుల మేత నిమిత్తం వేసుకున్న గడ్డివామి ప్రమాదవశాత్తు దగ్ధమైంది. ఈ ఘటన మాసాపేటలో మంగళవారం చోటుచేసుకుంది. అగ్నిమాపకశాఖ అధికారి నారాయణ కథనం మేరకు మాసాపేటకు చెందిన బి.హేమంత్ వంద గడ్డిమోపులతో వామివేశారు. ఈ మేరకు ప్రమాదవశాత్తు గడ్డివామికి నిప్పంటుకుని దగ్ధమైంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపుచేశారు.

గడువు పొడిగింపు

వెంకటగిరి: స్థానిక ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయం 2023–24 విద్యాసంవత్సరానికి సంబంధించి దరఖాస్తుల స్వీకరణ గడువు పొడిగించినట్లు ఏపీ ఆర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సరస్వతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అందులో పేర్కొన్నట్లు 5 నుంచి 8వ తరగతులకు, మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్, డిగ్రీ ప్రవేశం కోసం ఈనెల 28వ తేదీ వరకు గడువు పొడిగించనట్లు తెలిపారు.

వైఎస్సార్ బీమా అందజేత


బాధితురాలికి నగదు అందజేస్తున్న శంకరరాజు

సైదాపురం: చీకవోలు గ్రామ సచివాలయం పరిధిలో గురుకల ఆనంద్ ఈనెల 23న ప్రమాదవశాత్తు మృతిచెందాడు. మృతుని భార్య గురుకల ఈశ్వరమ్మకు మంగళవారం వైఎస్సార్ బీమా పథకం ద్వారా రూ.10వేలు ఆర్థికసాయాన్ని వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి శంకరరాజు అందజేశారు. కార్యదర్శిచంద్రమోహన్, రసూల్, వెంకటేష్ పాల్గొన్నారు.

సూళ్లూరుపేట: మన్నారుపోలూరులోని ఎస్టీ కాలనీకి చెందిన గెరిడి చిన్నరామయ్య (47) కిడ్నీ సమస్యతో బాధపడుతూ ఇటీవల మృతి చెందడంతో బాధిత కుటుంబానికి వైఎస్సార్‌సీపీ బీమా కింద రూ.10 వేలు తక్షణ సాయం కింద మంగళవారం అందజేశారు. వార్డు కౌన్సిల్ సభ్యురాలు తుపాకుల సుశీలమ్మ, పూసల బలిజ కార్పొరేషన్ డైరెక్టర్ తుపాకులు ప్రసాద్, మునస్వామి, సచివాలయ పరిపాలన కార్యదర్శి కృష్ణయ్య, సంక్షేమ కార్యదర్శి వెంకటలక్ష్మి, వలంటీర్ ఈశ్వరయ్య, పరమేశ్వరి పాల్గొన్నారు.

సచివాలయాల్లోనే మెరుగైన సేవలు

సైదాపురం: పేదలకు సచివాలయాల్లోనే మెరుగైన సేవలను అందిస్తున్నట్లు ఎంపీడీఓ వెంకటేశ్వర్లు తెలిపారు. గులించెర్ల, కృష్ణారెడ్డిపల్లి గ్రామ సచివాలయాలను మంగళవారం ఆయన తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ సచివాలయం సిబ్బంది బాధ్యతగా విధులను నిర్వర్తించాలన్నారు. అనంతరం నాడు–నేడు ద్వారా జరుగుతున్న పనులను ఆయన పరిశీలించారు. ఆయన వెంట ఏపీఎం రాధ పాల్గొన్నారు.

రేపటి నుంచి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు

సూళ్లూరుపేట: పట్టణంలోని మహదేవయ్య నగర్ సమీపంలోని జీఎన్‌టీ రోడ్డులో వెలసియున్న మద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వాముల వారి మఠంలో ఈనెల 27 నుంచి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలను నిర్వహించనున్నామని నిర్వాహకుడు చిట్టేటి పెరుమాళ్లు తెలిపారు. మే1న విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు.

సమష్టిగా నిధులు కేటాయించేలా చూడాలి


మాట్లాడుతున్న ఎంపీడీఓ విష్ణుచిరంజీవి

చిల్లకూరు: మండల పరిషత్ కింద విడుదలైన నిధులను ప్రతి సెగ్మెంట్ పరిధిలో సమానంగా ఖర్చు చేసేలా సమష్టి కేటాయింపులు చేయాలని ఎంపీటీసీ సభ్యులు తీర్మానించి ఎంపీడీఓ విష్ణుచిరంజీవికి వినతిపత్రం అందజేశారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ తుపాకులు వెంకటరమణమ్మ ఆధ్వర్యంలో మంగళవారం సర్వసభ్య సమావేశంలో పలు శాఖలకు చెందిన అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు ఆయా శాఖలకు చెందిన సమస్యలను సమావేశంలో లేవనెత్తారు. అనంతరం ఎంపీటీసీలు మొత్తంగా మండలానికి కేటాయింపులు జరిగిన నిధులతో అభివృద్ధి పనులు చేసే సమయంలో సమష్టిగా తీర్మానాలు చేసి పనులు కేటాయించాలని తీర్మానించారు.

అనంతరం ఎంపీడీఓకు వినతి పత్రం అందించారు. జెడ్పీటీసీ మన్నెం శీనయ్య, గూడూరు ఏఎంసీ చైర్ పర్సన్ ఓడూరు యమునమ్మ, వైస్ ఎంపీపీలు కుమారస్వామిరెడ్డి, చెంగయ్య, ఏఎంసీ వైస్ చైర్మన్ కొట్టు గోవర్ధన్, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, ఆర్ డబ్ల్యూస్ డీఈ నందకుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అప్పుల బాధ తాళలేక వ్యక్తి ఆత్మహత్య


ఆత్మహత్య చేసుకున్న సుబ్బయ్య

తడ: అప్పుల బాధతో ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన చిన్న మాంబట్టులో చోటుచేసుకుంది. ఎస్ఐ శ్రీనివాసరెడ్డి కథనం మేరకు.. చిన్న మాంబట్టు హరిజనవాడకు చెందిన సుబ్బయ్య(33). ఇతనికి ముగ్గురు సంతానం. స్థానికంగా ఓ ప్రైవేటు పరిశ్రమలో పనిచేసే సుబ్బయ్యే మూడేళ్ల క్రితం గ్రామంలో ఇల్లు కట్టుకున్నాడు. దీని కోసం చేసిన అప్పులు పెరిగిపోవడంతో దంపతుల మధ్య గొడవ జరిగి భార్య లావణ్య ఈనెల 15వ తేదీ ఉదయం పుట్టింటికి వెళ్లిపోయింది. దీంతో మనస్తాపానికి గురైన సుబ్బయ్య మధ్యాహ్నం గడ్డి మందు తాగాడు. గమనించిన తల్లి స్థానికుల సాయంతో సుబ్బయ్యను సూళ్లూరుపేట ప్రభుత్వాస్పత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం చెన్నైలోని ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం తెల్లవారుజామున మృతిచెందాడు.

ఆక్రమణల తొలగింపు


కోట బజారులో ఆక్రమణ తొలగింపును పరిశీలిస్తున్న ఆర్డీఓ

కోట: ఇరుకైన రోడ్లతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఊరట కలిగించేలా అధికారులు మంగళవారం కోట బజారువీధిలో ఆక్రమణల తొలగింపునకు శ్రీకారం చుట్టారు. గూడూరు ఆర్డీఓ కిరణ్‌కుమార్ పర్యవేక్షణలో ఆక్రమణల తొలగింపు చేశారు. ఆక్రమణల కారణంగా కోట బజారులో నిత్యం ట్రాఫిక్ సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఉన్నతాధికారులకు దీనిపై ఫిర్యాదులు అందడంతో ఆర్డీఓ కిరణ్‌కుమార్ దృష్టి సారించారు. రెవెన్యూ, ఆర్‌అండ్‌బీ అధికారులు సర్వే చేసి మార్కింగ్ ఇచ్చారు. ఆక్రమణదారులు స్వచ్ఛందంగా తొలగించుకునేందుకు అధికారులు వారం రోజులు గడువు ఇచ్చారు. గడువుముగియడంతో కోట గాంధీబొమ్మ సెంటర్, కొక్కుపాడు రోడ్డులో యంత్రాల సాయంతో ఆక్రమణలను తొలగించారు. దీనిపై అన్నీ వర్గాల ప్రజల నుంచి హర్షం వ్యక్తం అవుతుంది.ఈ ఆర్‌అండ్‌బీ డీఈఈ అరుణ, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నల్లపరెడ్డి వినోద్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

మలేరియా వ్యాధి నివారణపై అవగాహన

●ఘనంగా ప్రపంచ మలేరియా దినోత్సవం

గూడూరు: ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా అర్బన్ హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో మలేరియా నివారణపై అవగాహన కల్పిస్తూ మంగళవారం ర్యాలీ నిర్వహించారు. అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యురాలు బిందు, సబ్ యూనిట్ అధికారి కే రామరాజు, గౌస్ బాషా, రవి, కుమార్, గోపి, ఆరోగ్య, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

దక్కిలి: ప్రపంచ మలేరియా దినోత్సవం పురష్కరించుకుని దక్కిలి పీహెచ్‌సీ కార్యాలయంలో మంగళవారం అవగాహన కార్యక్రమం జరిగింది. అనంతరం పీహెచ్‌సీ నుంచి వెంకటగిరి–రాపూ రు జాతీయరహదారిలోని కమ్మపల్లి రోడ్డు సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఏపీ అంబేడ్కర్ గురుకుల పాఠశాల, కళాశాలలో విద్యార్థులకు మలేరియా నివారణపై అవగాహన కల్పించారు. వైద్యులు హరిత, బిందుప్రియాంక, సెల్వన్, ఎంపీహెచ్ఓ శివరామకృష్ణ, హెల్త్ సూపర్‌వైజర్లు విజయకుమారి, లీలమ్మ, ఆదిలక్ష్మి పాల్గొన్నారు.


గూడూరులో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

చిల్లకూరులో..

చిల్లకూరు: స్థానికంగా వైద్య సిబ్బంది మలేరియా వ్యాధి నివారణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. వైద్యులు అరాఫత్, సీహెచ్ఓ శ్రీనివాసులు, యూనిట్ అధికారి రామారాజు, పర్యవేక్షకులు రవికుమార్, మునిలక్ష్మి పాల్గొన్నారు.

చిట్టమూరులో

చిట్టమూరు: స్థానిక వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మంగళవారం మలేరియా వ్యాధి నివారణపై అవగాహన ర్యాలీ చేశారు. పీహెచ్‌సీ వైద్యురాలు భానుప్రియ, వైద్య సిబ్బంది బాబూరావు, నాగేశ్వరరావు, గురుస్వామి, కవిత, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.


దక్కిలిలో..

దొరవారిసత్రం: దోమ కాటుకు గురికాకుండా రాత్రుల సమయంలో దోమ తెరలు వినియోగించుకోవాలి. ఇంటి పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా దోమలను నిర్మూలించుకోవచ్చని డీవీ సత్రం పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ పద్మావతి అన్నారు. మంగళవారం దొరవారిసత్రం గ్రామంలో వైద్య సిబ్బంది అవగాహనా ర్యాలీ నిర్వహించి దోమల నుంచి రక్షణ ఏవిధంగా పొందాలి, అరికట్టాలనే అంశాలను వివరించారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యులు పద్మావతి, చైతన్య, సిబ్బంది కిరణ్, మైథిలీ, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.


చిల్లకూరులో..



చిట్టమూరులో..


దొరవారిసత్రంలో..